సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం । 26 । జూన్ । 2024



ఘనంగా స్నపన తిరుమంజనం

విశాఖ రుషికొండలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. 8లో



అప్పన్నకు ఆర్జిత సేవలు

సింహాచలం సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారికి ఆర్జిత సేవలు వైభవంగా జరిగాయి 8లో



సిరులతల్లికి పద్మారాధన

విశాఖ: బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 108 స్వర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు.

వరదల కాలం వచ్చేసింది

- గోదావరి వరద ప్రభావిత మండలాల్లో సహాయక చర్యలకు ముందస్తు ఏర్పాట్లు
- అందుబాటులో 1,664 మెట్రిక్ టన్నుల బఫర్‌స్టాక్
- వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం
- ముంపు బాధితులను తరలించేందుకు 12 లాంచీలు, 22 నాటు పడవలు
- కార్యాచరణతో ముందుకు సాగుతున్న అధికార యంత్రాంగం

గోదావరి వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం కార్యాచరణతో ముందుకు సాగుతోంది. కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తు ఏర్పాట్లపై చింతూరు ఐటీడీఏ పీవో సమావేశాలు నిర్వహించారు. ముంపు మండలాలైన చింతూరు, వీఆర్‌పురం, ఎటపాక, కూనవరంలో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. చింతూరు, వీఆర్‌పురం మండలాల్లో ఏర్పాట్లపై ఇప్పటికే ముందస్తు సమావేశాలు నిర్వహించారు. ఆహార కొరత లేకుండా, అత్యవసర సాయం అందించేందుకు నిల్వలను సిద్ధం చేశారు. ప్రత్యామ్నాయ రహదారులను అభివృద్ధి చేస్తున్నారు.



గోదావరి ముంపు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించే బోట్లు (ఫైల్)



ముంపునకు గ్రామంలో ప్రజలను తరలించేందుకు సిద్ధం చేసిన పడవ (ఫైల్)

కూనవరం: వర్షాకాలం మొదలైంది అంటే.. కూనవరం, వీఆర్‌పురం, ఎటపాక, వీఆర్‌పురం మండలాల ప్రజల్లో ముంపు గుబులు నెలకొంటుంది. ఎగువ రాష్ట్రాల్లో కురిసే వర్షాలకు గోదావరి నది ఉరకలు వేస్తుంది. ప్రధానంగా దీనిని ఆనుకుని ఉన్న నాలుగు మండలాలను అతలాకుతలం చేస్తుంది. రోజుల తరబడి ముంపులో ఉన్నందున ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటారు. ఏటా ఈ పరిస్థితి సర్వసాధారణం కావడంతో అధికార యంత్రాంగం ప్రజలకు అండగా నిలిచేలా ముందస్తు చర్యలు చేపడుతోంది. గత ప్రభుత్వం రూపొందించిన ప్రణాళిక మేరకు ఏర్పాట్లు ముమ్మరం చేసింది.

మూడు దశల్లో సహాయక చర్యలు

వరద సహాయక చర్యలు మూడు దశలలో చేపట్టాల్సి ఉంటుంది. మొదట వరదలు రాకమునుపే ముందస్తు చర్యలు చేపట్టడం. అంటే సురక్షిత ప్రాంతాలను గుర్తించి, అక్కడ తాత్కాలికంగా మౌలిక వసతులు కల్పించడం. రెండవది వరద ప్రభావం పెరుగుతున్న కొద్దీ లాంచీలు, పడవల ద్వారా వరద బాధితులను సురక్షిత ప్రదేశాలకు తరలించి సహాయక చర్యలు చేపట్టడం. మూడవది వరదలు తగ్గుముఖం పట్టగానే, పారిశుధ్య పనులు ముమ్మరం చేయడం, అనారోగ్య, అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్యశిబిరాలు నిర్వహించేలా గత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పుడు కూడా అధికారులు అదే ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. గోదావరి వరదలు తగ్గేవరకు జిల్లా, డివిజన్ స్థాయి అధికార యంత్రాంగమంతా ముంపు మండలాలపైనే దృష్టి సారిస్తాయి.

- ముంపు మండలాల్లో ఏటా జూలై, ఆగస్టు నెలల్లో ఎగువన కురిసిన భారీ వర్షాలకు గోదావరి, శబరి నదులకు వరద పోటు వస్తుంది. వందలాది గ్రామాలు ముంపునకు గురవుతుంటాయి. ఈ సమయంలో వరద బాధితులు మెరక ప్రదేశాల్లో గుడారాలు ఏర్పాటు చేసుకుని తల దాచుకుంటుంటారు. ప్రభుత్వం వారికి పునరావాస చర్యలు చేపడుతుంది.

నాలుగు మండలాల్లో 62 పునరావాస కేంద్రాలు

గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలైన కూనవరం, వీఆర్‌పురం, ఎటపాక, వీఆర్‌పురం మండలాల్లో 62 పునరావాస కేంద్రాల ఏర్పాటుకు అధికార యంత్రాంగం ప్రణాళిక రూపొందించింది.

- మూడు నెలలకు సరిపడా 1664.403 మెట్రిక్ టన్నుల బఫర్‌స్టాక్ ఏర్పాటు చేసింది. పంచదార 99,327 కిలోలు, కందిపప్పు 99, 327 కిలోలు సిద్ధం చేసింది.
- డీజిల్ 20 వేల లీటర్లు, కిరోసిన ఐదు వేల లీటర్ల కిరోసిన్, మరో 5వేల లీటర్లు పెట్రోలు అందుబాటులో ఉంచారు.
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన 12 లాంచీలు, 22కు పైగా నాటు పడవలు అవసరం ఉంటుందని పోర్టు అధికారులకు లేఖ పంపారు.
- ముంపు ప్రాంతాల మహిళల సౌకర్యార్థం మొదటి సారిగా బయో టాయిలెట్లు ఏర్పాటు చేయనున్నారు.
- అత్యవసర సేవలు అందించేందుకు వీలుగా కూనవరం మండలంలో బోదునూరు– ఏడుగురాళ్లపల్లి, చింతూరు మండలంలో రెడ్‌క్రాస్ బిల్డింగ్–సింగన్నగూడెం, పెదమట్టపల్లి– కన్నులూరు రహదారులను సిద్ధం చేస్తున్నారు.

వరద సమాచారానికి కంట్రోల్ రూమ్‌లు



సబ్‌కలెక్టర్ కార్యాలయంతో పాటు తహసీల్దార్ కార్యాలయాల్లో వరద సమాచారం తెలుసుకునేందుకు కంట్రోల్ రూమ్‌లు అందుబాటులో ఉంటాయి. వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా ఎప్పటికప్పుడు వరద సమాచారాన్ని ప్రజలకు తెలియజేసే సౌకర్యం జిల్లా అధికార యంత్రాంగం కల్పిస్తుంది. గ్రామ కమిటీలు, రెండేసి చొప్పున జోనల్ టీమ్‌లు, సెక్టోరల్, సంచార బృందాలు 24 గంటలు సేవలందిస్తాయి.

– కావూరి చైతన్య, ఐటీడీఏ పీవో, చింతూరు

న్యూస్‌రీల్

ఒకటి నుంచి శ్రీవారి సేవలు



శ్రీవారి ఆలయ ముఖద్వారం

కొమ్మాది (విశాఖ): రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జూలై 1వ తేదీ నుంచి శ్రీవారి సేవల్లో భక్తులు పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు దేవస్థానం నిర్వాహకులు తెలిపారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే సుప్రభాత సేవకు ఒకరికి రూ.100, పుష్పాలంకరణకు రూ.12,000(నలుగురు కుటుంబ సభ్యులు), 8 గంటలకు నిర్వహించే తోమాల సేవకు ఒక్కొక్కరికి రూ.200, 8.30 జరిగే సహస్ర నామార్చనకు ఒక్కొక్కరికి రూ. 200, 9.30 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు జరిగే అర్చనకు ఒక్కొక్కరికి రూ.100, ప్రతీ శుక్రవారం ఉదయం 6.30 గంటలకు నిర్వహించే శ్రీవారి అభిషేకానికి ఒక్కొక్కరికి రూ. 250, ఏకాంత సేవకు రూ.100, వేదాశీర్వచనానికి రూ.1,500(నలుగురు వరకు), భోగంనకు రూ.10,000 చొప్పున నిర్ణయించారు. ఈ సేవల్లో పాల్గొనే భక్తులు దేవస్థానాన్ని సంప్రదించాలని సూచించారు.

మారుజాతి కలప పట్టివేత



స్వాధీనం చేసుకున్న కలప

కొయ్యూరు: తరలించేందుకు చీడిపాలెం సమీపంలో నిల్వ ఉంచిన రూ.44,172ల విలువైన 48 మారుజాతి కలపను పెదలవస రేంజర్ శివరంజని ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు ఎఫ్ఎస్‌వో నూకరాజుతో కలిసి కలపపై దాడులు చేశారు. పట్టుకున్న వాటిలో 35 గన్నెర, 9 వేగిస ముక్కలున్నాయి. మరో నాలుగు ముక్కలు వేరే కలపజాతికి చెందినవని వారు తెలిపారు. ఈ సందర్భంగా రేంజర్ శివరంజని మాట్లాడుతూ అటవీ రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.కలప స్మగ్లర్లపై నిఘా ఉంచామని తెలిపారు. జాతీయ రహదారిపై చెక్‌పోస్టు ఏర్పాటుకు చేసేందుకు ప్రతిపాదిస్తున్నట్టు చెప్పారు.గతంలో కాకరపాడులో చెక్‌పోస్టు ఉండేదన్నారు. ఇప్పుడు జాతీయ రహదారి కావడంతో చెక్‌పోస్టు ఆవశ్యకతను అధికారులకు నివేదిస్తామన్నారు. కాకరపాడు నర్సరీని వినియోగంలోకి తీసుకువస్తామని రేంజర్ పేర్కొన్నారు.

ఏ క్షణమైనా పెద్దేరు నీరు విడుదల

- ఏటి బాధిత గ్రామాలు అప్రమత్తంగా ఉండాలి
- జలాశయం జేఈ సుధాకర్‌రెడ్డి

మాడుగుల (అనకాపల్లి): పెద్దేరు జలాశయంలో రోజురోజుకు నీటిమట్టం పెరగడంతో జలాశయం నుంచి ఏ సమయంలోనైనా పెద్దేరులోకి వరద నీరు విడుదల చేస్తామని జేఈ సుధాకర్‌రెడ్డి తెలిపారు. రిజర్వాయర్ గరిష్ట నీటిమట్టం 137 మీటర్లు కాగా జలాశయంలోకి వరద నీరు చేరుతుండడంతో ప్రస్తుతం 136.30 మీటర్లకు చేరుకుంది. పరివాహన ప్రాంతంలో వర్షాలు అధికమైతే జలాశయం నుంచి ప్రధాన గేట్లు ఎత్తి వరద నీరు పెద్దేరులోకి విడుదల చేస్తామన్నారు. రాత్రి పూట రైతులు పెద్దేరులో దిగరాదన్నారు. పెద్దేరు ఏటిబాధిత గ్రామాలు సత్యవరం, జంపెన, వీరవిల్లి, వీరనారాయణం, జి.అగ్రహారం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జేఈ తెలిపారు.

28, 29 తేదీల్లో జాబ్ మేళా

మహారాణిపేట (విశాఖ) : మద్దిలపాలెంలోని వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఈనెల 28, 29 తేదీల్లో జాబ్‌మేళా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన గోడ పత్రికను మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆవిష్కరించారు. టెక్ మహీంద్ర సంస్థలో 328 బీపీవో ఉద్యోగాల ఎంపిక కోసం నిర్వహించనున్న ఈ మేళాకు జిల్లా ఉపాధి కార్యాలయం, నోడల్ జవహర్ నాలెడ్జి సెంటర్ సంయుక్తంగా సహకారం అందిస్తున్నాయి. డిగ్రీ పాస్ లేదా ఫెయిల్, ఇంగ్లిష్ కమ్యూనికేషన్‌లో ప్రతిభ గల వారు అర్హులు. అర్హత గల అభ్యర్థులు https://me-qr.com/niVxxcpx లింక్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. ఉత్తరాంధ్రలోని జిల్లాల వారు ఆయా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ల్లో ఆన్‌లైన్‌లో https://employment.ap.gov.inలో నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి సుబ్బిరెడ్డి తెలిపారు.

చింతపల్లి ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తల బదిలీ



బదిలీ అయిన శాస్త్రవేత్తను సత్కరిస్తున్న ఆర్ఏఆర్ఎస్ సిబ్బంది

చింతపల్లి రూరల్: స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో (ఆర్ఏఆర్ఎస్)లో పనిచేస్తున్న ఇద్దరు శాస్త్రవేత్తలు మంగళవారం బదిలీ అయ్యారు. వలిశెల ప్రాజెక్ట్ శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ ఎం.శ్రీనివాసరావుకు శ్రీకాకుళం జిల్లా అముదాలవలస వ్యవసాయ పరిశోధన స్థానం, విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ కదిరి మోహన్‌కు తిరుపతి బదిలీ అయింది. ఈ సందర్భంగా వారిని సహచర శాస్త్రవేత్తలు, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

'పద్మ' అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

మహారాణిపేట (విశాఖ): కేంద్ర ప్రభుత్వం.. 2025 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించే 'పద్మ'అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి కలెక్టర్ కె.మయూర్ అశోక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అవార్డులకు దరఖాస్తు చేసేవారు పలు రంగాల్లో విశిష్ట సేవలు అందించి ఉండాలని పేర్కొన్నారు. కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక/సాంఘిక సేవ, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ప్రజా సంబంధాలు, సివిల్ సర్వీసులు, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ రంగాల్లో విశిష్ట సేవలందించినవారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని చెప్పారు. https://awards.gov.in ద్వారా వచ్చే నెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆ దరఖాస్తు జిరాక్స్ కాపీతో పాటు సాఫ్ట్ కాపీని జిల్లా యువజన సంక్షేమ అధికారి/ముఖ్య కార్యనిర్వహణాధికారి, సెట్విస్ కార్యాలయం, యువజన భవన్, మహారాణిపేట చిరునామాలో సమర్పించాలని సూచించారు.

పీఎం జన్‌మన్‌కు మెట్టపాలెం ఎంపిక



తాటిపూడి డ్యాంపై నాటుపడవపై ప్రయాణిస్తున్న ఐటీడీఏ పీవో అభిషేక్



మెట్టపాలెం గ్రామంలోని గిరిజనులతో సమావేశమైన ఐటీడీఏ పీవో, అధికారులు

- పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్
- గ్రామస్తులతో సమావేశం
- తాటిపూడి జలాశయం సందర్శన

అనంతగిరి: ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయమహా అభియాన్ (పీఎం జన్‌మన్) పథకంలో చిలకలగెడ్డ పంచాయతీ మెట్టపాలెం గ్రామం ఎంపికైందని పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్ తెలిపారు. మంగళవారం ఆయన మండలంలో పర్యటించారు. చిలకలగెడ్డ సచివాలయాన్ని తనిఖీ చేశారు. అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం మెట్టపాలెం గ్రామాన్ని సందర్శించి, గిరిజనులతో మమేకమయ్యారు. జీలుగులపాడు సమీపంలోని గోస్తనీ నది మధ్యలో నిలిచిపోయిన వంతెన పూర్తిచేయడమే కాకుండా హౌసింగ్, రోడ్డు సౌకర్యం, సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి కృషి చేయాలని వారు కోరారు. తాటిపూడి డ్యాంపై చేపలవేట సాగిస్తూ జీవనం సాగిస్తున్నామని, 32 బోట్లు, వలలు, ఐస్‌బాక్స్‌లు అందజేయడమే కాకుండా మార్కెటింగ్ సదుపాయానికి తగిన సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ అర్హులైన గిరిజనులకు ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. జలజీవన్‌మిషన్‌లో తాగునీటి సదుపాయం, విద్యుత్ సౌకర్యం, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్‌కార్డులు మంజూరుచేస్తామని, బ్యాంకుఖాతాలను తెరిపి పీఎం కిసాన్ వర్తింపజేస్తామని ఆయన పేర్కొన్నారు. మల్టీపర్పస్ సెంటర్ నిర్మాణానికి 20 సెంట్లు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తాటిపూడి జలాశయంలో నాటు పడవపై విహరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు టీఎస్ ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, టీడబ్ల్యూ ఈఈ వేణుగోపాల్, హౌసింగ్ ఈఈ బి.బాబు, వ్యవసాయ జిల్లా అధికారి ఎస్.బి.నందు, ఎంపీడీవో నగేష్, తహసీల్దార్ నాగజ్యోతి, ఎంపీటీసీ తడబారికి మితుల, ఆర్ఐ శంకరరావు, ఏఈ గణేష్, కార్యదర్శి లావణ్య, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

గిరి మహిళకు అండా దండా

సత్వర వైద్యం చేయాలని ఆదేశించిన ఎంపీ డాక్టర్ తనూజారాణి



గిరిజన మహిళ మర్రి గాసమ్మ

మహారాణిపేట (విశాఖ) : విశాఖ కేజీహెచ్‌లో 13 రోజులుగా వైద్యం అందక అవస్థ పడుతున్న గిరిజన మహిళకు అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మా తనూజారాణి అండగా నిలిచారు. అరకులోని పెదబయలు మండలం పెదకోడాపల్లి పంచాయతీలోని పెదగొంది గ్రామానికి చెందిన మర్రి గాసమ్మ (34) ఈనెల 12న చికిత్స కోసం విశాఖ కేజీహెచ్‌లో చేరింది. నేటికి 13 రోజులు కావస్తున్నా ఇప్పటికీ ఆమెకు ఎలాంటి వైద్యం అందలేదు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ తనూజారాణి స్పందించారు. ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న ఆమె కేజీహెచ్ వర్గాలతో చరవాణి ద్వారా మాట్లాడారు. రోగి సమస్యను వారికి వివరించారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీ ఆదేశించడంతో తక్షణం వైద్యులు స్పందించారు. గురువారం శస్త్ర చికిత్స చేయడానికి కేజీహెచ్ వైద్యులు అంగీకరించడంతో వారిని ఎంపీ తనూజారాణి అభినందించారు.

బడిఈడు పిల్లలను చేర్పించండి

- డీఈవో బ్రహ్మాజీరావు
- జి.మాడుగులలో నేను బడికి పోతా ప్రచార ర్యాలీ



నేను బడికి పోతా ర్యాలీలో మాట్లాడుతున్న డీఈవో బ్రహ్మాజీరావు

జి.మాడుగుల: గ్రామాల్లో బడి ఈడు, డ్రాపౌట్ పిల్లలను పాఠశాలలో చేర్పించి నేను బడికి పోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఈవో బ్రహ్మాజీరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో గాంధీనగరంలో ఎంపీపీ, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల, స్థానిక గురుకులం పాఠశాల, వి.కోడాపల్లిలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను చేర్పించే బాధ్యత ప్రధాన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. అన్ని గ్రామాల్లో డ్రాపౌట్ పిల్లలు లేకుండా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తే బాధ్యులైన ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. విద్యార్థులకు విద్యాకిట్లు అందించడమే కాకుండా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అంతేకాకుండా ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సీహెచ్ బాబూరావు పడాల్, సీఆర్పీలు, హెచ్ఎంలు బాలరాజు, ప్రదీప్‌చంద్ర, కె నాగరాజు, సుభద్రమ్మ, సువర్ణ పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటా



ఉర్రాడలో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

- అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం
- ఉర్రాడలో పర్యటన
- కాసేపు విద్యార్థులకు బోధన

పెదబయలు: అరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా తనను గెలిపించిన ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. మంగళవారం మండలంలోని పెదకోడాపల్లి పంచాయతీ ఉర్రాడ గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో కాసేపు విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థుల నుంచి పలు ప్రశ్నలకు సమాధానలు రాబట్టారు. సరియైన సమాధానాలు చెప్పడంతో వారిని అభినందించారు.అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. అలాగే విద్యార్థులు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం కిట్లు అందాయాల లేదా అని తెలుసుకున్నారు. అనంతరం ఆయనను గ్రామస్తులు,పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.వార్డు సభ్యులు మాధవరావు, వైఎస్సార్ సీపీ నాయకులు రాజారావు గ్రామ పెద్ద కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో భారీ వర్షం





అరకు-పాడేరు జాతీయ రహదారిలో కురుస్తున్న భారీ వర్షం

సాక్షి,పాడేరు: మన్యంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. అరకులోయ, డుంబ్రిగుడ, హుకుంపేట, పాడేరు ప్రాంతాల్లో కుండపోతను తలపించింది. జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. ఉరుములు, మెరుపులు, పిడుగుల శబ్దానికి గిరిజనులు ఆందోళనకు గురయ్యారు. అరకు-పాడేరు జాతీయ రహదారిలో ద్విచక్ర వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు. గెడ్డలు, వాగుల్లో ప్రవాహ ఉధృతి నెలకొంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఖరీఫ్‌కు ఎంతో ఉపయోగమని గిరి రైతులు తెలిపారు.

ఇగ్నోలో ఎంబీఏ కొత్త కోర్సులు ప్రారంభం

ఎంవీపీకాలనీ (విశాఖ) : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో ఎంబీఏ కొత్తకోర్సులు అందుబాటులోకి వచ్చినట్లు విశాఖ ప్రాంతీయ కేంద్రం సంచాలకుడు డాక్టర్ గోనిపాటి ధర్మరావు వెల్లడించారు. ఎంబీఏ హెల్త్ కేర్, హాస్పటల్ మేనేజ్‌మెంట్, ఎంబీఏ అగ్రి మేనేజ్‌మెంట్ కోర్సులు కొత్త అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. రెండేళ్ల కాలవ్యవధిలో అందిస్తున్న ఈ కోర్సుల్లో ఏదైనా డిగ్రీ అర్హతతో చేరవచ్చన్నారు. రూ.64 వేలు కోర్సు ఫీజుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇగ్నో వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ అడ్మిషన్ పొందవచ్చన్నారు.

ఘనంగా మోదకొండమ్మ జాతర



నక్కలపుట్టులో ఘటాలను ఊరేగిస్తున్న భక్తులు



అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు

సాక్షి, పాడేరు: మండలంలోని కిండంగి పంచాయతీ ప్రజల ఆరాధ్యదైవం నక్కలపుట్టులోని మోదకొండమ్మతల్లి మూడు రోజుల జాతర మంగళవారంతో ఘనంగా ముగిసింది. సాయంత్రం అమ్మవారి ఆలయంతో పాటు సతకం పట్టు వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంట్లో పూజల అనంతరం అమ్మవారి మట్టి, ఇత్తడి ఘటాలను మోదకొండమ్మ తల్లి ఆలయం వరకు మోసుకువెళ్లి సమర్పించారు. సాయంత్రం మోదమ్మ ఉత్సవ విగ్రహం, పాదాలు, మట్టి, ఇత్తడి ఘటాలను నక్కలపుట్టు,సేరిబయలు గ్రామాల మీదుగా వంతాడపల్లి తోటల్లోని అమ్మవారి ఆలయం వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. మోదమ్మకు పూజలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు.

క్లుప్తంగా

ఘనంగా స్నపన తిరుమంజనం

కొమ్మాది (విశాఖ) : రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శ్రీవారి శ్రవణ నక్షత్రం సందర్భంగా స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీవారి ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించారు. అనంతరం టీటీడీ అర్చకుల ఆధ్వర్యంలో ఉత్స వమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి అభిషే కాలు, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు, వేద పండితులు, అధికారులు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

మారేడుమిల్లి: మండల కేంద్రం మారేడుమిల్లికి చెందిన వేగి నాగజ్యోతి ఈ నెల 8న అదృశ్య మైనట్టు ఎస్‌ఐ రాము తెలిపారు. ఇంటర్మీడి యెట్ విద్యార్హత సర్టిఫికెట్లు తీసుకుని వస్తానని బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాకపోవ డంతో తండ్రి వీర్రాజు...బంధువులు, స్నేహి తుల ఇళ్ల వద్ద గాలించారు. ఆమె ఆచూకీ తెలి యకపోవడంతో మంగళవారం ఫిర్యాదు చేసినట్టు ఎస్‌ఐ చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తు న్నట్టు ఆయన తెలిపారు.

అప్పన్నకు ఆర్జిత సేవలు



యజ్ఞోపవీత ధారణ ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం (విశాఖ): శ్రీ వరాహ లక్ష్మీనృసిం హస్వామికి మంగళవారం ఆర్జిత సేవలు వైభ వంగా జరిగాయి. ఆలయ కల్యాణ మండపం లో ని వేదికపై ఉదయం 9.30గంటల నుంచి నిత్య కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజ స్వామి, శ్రీదేవి, భూదేవిలను ఆలయ ఆస్థాన మండపంలోని వేదికపై అధిష్ఠింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలలో కల్యాణం నిర్వహించారు.

- శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి సహస్రనా మార్చన ఘనంగా జరిగింది. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను కల్యాణ మండపంలో వేదికపై అధిష్ఠింపజేసి 1001 నామాలను పఠిస్తూ స్వామికి తులసితో అర్చన చేశారు.
- శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి గరుడసేవ వైభవంగా జరిగింది. గరుడవాహనంపై స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని అధిష్ఠింపజేసి అష్టోత్తరంపూజ నిర్వ హించారు. భక్తులను గరుడవాహనం చుట్టూ ప్రదక్షిణ చేయించారు.

నేడు ప్రపంచ మాదక ద్రవ్యాల విముక్తి దినోత్సవం

పరివర్తన



మొదట్లో సరదాగా తీసుకున్న మత్తు పదార్థాలే మనల్ని బానిసను చేస్తాయి. ఇక వాటి నుంచి బయటపడలేక ఆత్మస్థైర్యం కోల్పోతాం. ఏ పనీ చేయడానికి ఇష్టపడం. ఆపై సంపాదన లేక ఆర్థిక ఇబ్బం దులు పడతూ కుటుంబాలను పోషించలేక బలవన్మరణాలకు పాల్పడుతుంటాం. ఇలా ఎంతోమంది జీవితాలు ఛిన్నాభిన్నమ వుతున్న నేపథ్యంలో అటువంటి వారిలో పరివర్తన తీసుకురావడా నికి డీ అడిక్షన్ సెంటర్ కృషి చేస్తోంది. మరలా జనజీవన స్రవంతిలో **సాధారణ జీవనం ప్రారంభించేలా పనిచేస్తోంది.**

- మత్తుకు బానిసైన వారికి చికిత్స
- జిల్లాలో డీ అడిక్షన్ సేవలు
- నెల రోజులపాటు ఉచిత వైద్యం, భోజన వసతి
- ఇప్పటి వరకు 250 మందికి విముక్తి

నక్కపల్లి: మత్తుపదార్థాలకు బానిసయితే జీవితం నాశనం కావడంతోపాటు వారిపై ఆధారపడ్డ ఆ కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతాయి. తమ ఆరోగ్యాలను పాడుచేసుకోవడంతోపాటు, సమా జంలోనూ చులకనైపోతారు. ఇటువంటి వారు మత్తుపదార్థాల నుంచి బయట పడ్డారంటే కొత్త జీవితాన్ని ప్రారంభించినట్లే. ఇటువంటి వ్యసనప రులను మత్తు నుంచి విముక్తి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్వచ్ఛంద సంస్థల సహకారంతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. ఇప్పటి వరకు పట్టణాలకే పరిమితమైన ఇటువంటి డీ అడిక్షన్ సెంటర్ (వ్యసన విముక్తి కేం ద్రం) అనకాపల్లి జిల్లాలోనూ ప్రారంభమైంది. అన కాపల్లి మండలం పిసినికాడ కేంద్రంగా పరివర్తన పేరుతో వ్యసన విముక్తి కేంద్రం ఆర్నెల్ల క్రితం తమ కార్యకలాపాలు ప్రారంభించింది. మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ సంస్థ పర్యవే క్షణలో సీడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటైన వ్యసన విముక్తి కేంద్రం వ్యసనపరుల్లో పరివర్తన తీసుకొచ్చేందుకు కృషి చేస్తోంది. ఇప్పటివరకు 45 మందిని ఇన్‌పేషెంట్లుగా చేర్చుకుని చికిత్స అందిం చి వారిలో పరివర్తన తీసుకొచ్చింది. 250 మందిని ఔట్‌పేషెంట్లుగా కౌన్సెలింగ్ చికిత్స అందించి మత్తు పదార్థాలకు దూరం చేసింది.

వైద్య సిబ్బంది పర్యవేక్షణలో విముక్తి కేంద్రం..

కేంద్ర ప్రభుత్వ సహకారం, పర్యవేక్షణలో నడిచే పరివర్తన కేంద్రంలో వైద్యుడు, నర్సులు, కౌన్సెలర్లు, మానసిక వైద్యనిపుణులు, యోగా ఇన్‌స్ట్రక్టర్లు, కుటుంబ సలహాదారులు, ఆధ్యాత్మిక వేత్తలు, మనోల్లాస ఉపాధ్యాయులు పనిచేస్తారు. వీరందరి పర్యవేక్షణలో ఇక్కడ ఒకేసారి 15 మంది పేషెంట్లను చేర్చుకుని ఉచిత భోజన వసతి కల్పిం చి వైద్య సహాయం అందించే ఆస్పత్రి ఉంది. నెల రోజులపాటు ఇక్కడ అన్ని వసతి సదుపాయాలు కల్పిస్తారు.

బాధితుల గుర్తింపు ఇలా...

విముక్తి కేంద్రంలో పనిచేసే సిబ్బంది, కౌన్సెలర్లు ఎక్కువగా మద్య ప్రభావిత గ్రామాలను, ఏరియాలను గుర్తిస్తారు. అక్కడ బాధిత కుటుంబా లతో మమేకమవుతారు. వారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రామాణికాలను అనుసరించి పరీక్షలు నిర్వ హిస్తారు. ఈ పరీక్షల్లో బాధితుడిని కొన్ని ప్రశ్నలు అడిగిఃస సమాధానాలు రాబడతారు. వచ్చిన సమా ధానాలను బట్టి వ్యసన తీవ్రతను గుర్తిస్తారు. అటు వంటి వారికి ఇన్‌పేషెంట్లుగా లేదా ఔట్‌పేషెం ట్లుగా చికిత్స చేయాలా అనేది నిర్ధారిస్తారు.



అనకాపల్లి సమీపంలో పిసినికాడ వద్ద ఏర్పాటు చేసిన పరివర్తన వ్యసన విముక్తి కేంద్రం



కేంద్రంలో చేరిన వ్యసన పరులకు యోగా శిక్షణ

చికిత్స ఇలా...

మత్తుపదార్థాలకు బానిసైన వారిని కుటుంబ సభ్యులు, అంగన్‌వాడీ కేంద్రాల అవగాహన కార్య క్రమాల ద్వారా గుర్తిస్తారు. ఆ తర్వాత విముక్తి కేం ద్రంలో చేర్చుకుంటారు. వ్యసనపరుల ఆరోగ్య పరి స్థితిని తీవ్రతను బట్టి రెండు రకాలుగా చికిత్స అం దిస్తారు. ఇన్‌పేషెంట్లయితే నెల రోజులపాటు ఈ కేంద్రంలో ఉండాలి. ఔట్‌పేషెంట్లు వారానికి, నెల కొకమారు కేంద్రానికి వచ్చి మందులు వాడటం, కౌన్సెలింగ్ తీసుకోవడం వంటివి చేస్తారు. వీరితో ఒకేసారి మాన్పించడం కూడా కష్టమే. అలా చేస్తే మంచి కంటే చెడు జరిగే అవకాశం ఎక్కువగా ఉం టుంది. అస్వస్థతకు గురయ్యే అవకాశాలు ఉం టాయి. వారే స్వచ్ఛందంగా మత్తు పదార్థాలను మానేసే స్థాయికి తీసుకొస్తారు. మత్తు పదార్థాల నుంచి దూరం కావడం కోసం ఇక్కడ మందులు, ఇంజక్షన్, కౌన్సెలింగ్ ద్వారా చికిత్స అందిస్తారు. వారికి యోగా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఉల్లాసం , ఆనందం కలిగించే కార్యక్రమాలు నిర్వహిస్తారు. మానసికంగా వీరంతా మత్తుకు దూరమయ్యేలా కార్యక్రమాలు నిర్వహిస్తారు. వీరికి ఈ పునరావాస కేంద్రంలో టీవీ, దిన, మాసపత్రికలు, మ్యాగజైన్లు, ఆధ్యాత్మిక గ్రంథాలను అందుబాటులో ఉం చుతారు. వీరికి రోజూ పతంజలి, అష్టాంగ యోగా సనాలు, ప్రాణాయామం కూడా నేర్పిస్తారు. చికిత్స పూర్తయిన తర్వాత కూడా వీరిపై రెండేళ్లపాటు పర్య వేక్షణ ఉంటోంది.



విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం



గ్రామాల్లో మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మత్తుకు బానిస కాకుండా ముందస్తు చర్యలు..

మత్తుకు బానిస కాకుండా ముందు జాగ్రత్త చర్యలు, అవగాహన కార్యక్రమాలను విముక్తి కేం ద్రం నిర్వాహకులు చేపడతారు. సంఘంలో గౌరవ మర్యాద గలవారిని పీర్ ఎడ్యుకేటర్లుగా నియమి స్తారు. వీరి ద్వారా 16 నుంచి 18 ఏళ్ల వయసు గల యువతను గుర్తిస్తారు. రోజు మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పి స్తారు. వీరి సాయంతో ఆయా గ్రామాలు, వార్డుల పరిధిలో మత్తుకు బానిసైన వారికి, యువతకు అవ గాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. డ్రగ్స్‌కు అల వాటు పడకుండా వారిలో చైతన్యం తీసుకువస్తారు. చిన్న వయసులోనే మత్తుకు అలవాటు పడకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

కలలోనూ ఊహించలేదు

నేను ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నాను. ఫొటో, వీడియో షూటింగ్‌లు చేయడంతోపాటు, పొలిటి కల్ పార్టీ సమావేశాలను కవర్ చేసేవాడిని. బాగా డబ్బులు వచ్చేవి. దాంతో విపరీతంగా తాగేవాడి ని. తాగిన మైకంలో భోజనమూ చేసేవాడిని కాదు. ఆరోగ్యం పాడయ్యేది. ఒక షూటింగ్‌కు వెళ్లి కార్యక్రమం అనంతరం ఇచ్చిన డబ్బులతో విపరీ తంగా మద్యం సేవించాను. మైకంలో అక్కడే పడి పోయాను. లక్షలాది రూపాయల విలువైన నా కెమెరాలు, ఫోన్ చోరీకి గురయ్యాయి. అప్పటి నుంచి డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి అప్పు చేసి తాగేవా డిని. అనకాపల్లిలో పరివర్తన డీ అడిక్షన్ సెంటరు ఏర్పాటు చేసిన విషయాన్ని నా భార్య తెలుసుకుని నన్ను అక్కడ చేర్పించింది. చేరిన రెండు రోజుల పాటు ఇబ్బంది పడ్డాను. వెళ్లిపోతానని మొండికేస్తే అక్కడ సిబ్బంది, కౌన్సెలర్లు నాకు కౌన్సెలింగ్ ఇచ్చి నెలరోజులపాటు చికిత్స చేశారు. మత్తు పదార్థాల నుంచి విముక్తి కోసం మందులు, ఇంజ క్షన్‌లు ఇచ్చారు. యోగా నేర్పించడం, పత్రికలు, పుస్తకాలు చదివించడం, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేశారు. దీంతో నెలరోజులు నేను మద్యం అనేది దరిదాపుల్లో లేకుండా ఉండగ లిగాను. డిశ్చార్జి అయ్యాక ఇంటికి వచ్చాను. ప్రస్తుతం మద్యం జోలికి వెళ్లడం లేదు. ఎంచక్కా మామూలుగా షూటింగ్‌లకు వెళ్తూ వచ్చిన సంపా దనతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. ఎప్పుడైనా ఇబ్బంది ఏర్పడితే పరివర్తన కేంద్రం వారితో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరిం చుకుంటున్నాను. మామూలు మనిషిని అవు తానని కలలోనూ ఊహించలేదు.

– సాంబమూర్తి, ఫొటోగ్రాఫర్, మాకవారిపాలెం (పేరు, ఊరు మార్చాం)

మత్తు నుంచి విముక్తి కల్పించడమే లక్ష్యంగా...

కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అనకాపల్లి జిల్లాలో డీ అడిక్షన్ సెంటరు ఏర్పాటు చేశాం. ఇక్కడ ఉచిత, భోజన, వసతి సదుపాయాల తోపాటు, వైద్య సేవలు, కౌన్సెలింగ్ ఇస్తున్నాం. మత్తుకు బానిసైన వారికి విముక్తి కల్పిస్తాం. వారు జనజీవన స్రవంతిలో ఆరోగ్యంగా జీవిం చడం కోసం పరివర్తన కేంద్రం పనిచేస్తోంది. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

-వి.సన్యాసిరాజు, కార్యదర్శి, సీడ్ సంస్థ

లైంగిక దాడికి యత్నించిన ఇద్దరికి ఐదేళ్ల జైలు

విశాఖ లీగల్: బుద్ధిమాంద్యం గల బాలికపై లైం గిక దాడికి యత్నించిన ఇద్దరు యువకులకు ఐదేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరు రూ.15 వేల చొప్పున జరిమానా విధిస్తూ నగరంలోని పోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి జి.ఆనంది మంగళవారం తీర్పు చెప్పారు. జరిమానా సొమ్మును బాలికకు ఇవ్వాలని తీర్పులో పేర్కొ న్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నింది తులు బొజ్జ సత్యనారాయణ, జలసూత్రం వరం గాజువాకలోని గుడివాడ అప్పన్న కాలనీలో ఉం టున్నారు. స్నేహితులైన వీరు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. 2016 జనవరి 20వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట సమ యంలో బుద్ధిమాంద్యం గల బాలిక సమీపం లోని పాఠశాలకు వెళ్లి వస్తుండగా నిందితులు ఆమెపై కన్నేశారు. జింక్ వెనుక వైపు ఉన్న దారిలో కాపు కాశారు. బాలిక ముందు ఆమె అమ్మమ్మ ఎస్.లక్ష్మి కూడా ఉంది. ఇద్దరు యువ కులు బైక్‌పై బాలికను అపహరించి లైంగిక దాడికి ప్రయత్నించారు. పక్కనే ఉన్న బాలిక అమ్మమ్మ గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు గుమిగూడారు. దీంతో వారు బైక్‌ను అక్కడే వది లేసి పారిపోయారు. బాధితురాలి అమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాజువాక పోలీసులు నిందితులపై భారతి శిక్షాస్మృతి 354 ఏ కింద కేసు నమోదు చేశారు. అలాగే పోక్సో చట్టం కింద కూడా కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావ డంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు ఇచ్చారు.

గిరిజనులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం

ఐటీడీఏ పీవో అభిషేక్



మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో అభిషేక్

అరకులోయటౌన్: గిరిజనులకు ఆర్థిక అక్షరాస్య తపై అవగాహన అవసరమని, దానిని కల్పించేం దుకు అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ పీవో అభిషేక్ తెలిపారు. స్థానిక పోస్టాఫీస్‌లో జరిగిన ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. 20 మంది పోస్టల్ సిబ్బందికి ఎక్సలెన్స్ అవార్డులు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. మారుమూల గ్రామాల్లో పోస్టల్ సేవలను మరింత విస్తృతం చేయాలని, బీమా పథకాలు, పోస్టల్ బ్యాంకింగ్, సుకన్య సమృద్ధియోజనపై అవ గాహన కల్పించాలన్నారు. అనంతరం ఐటీడీఏ పీవో అభిషేక్‌ను పోస్టల్ ఉద్యోగులు సత్కరించారు. సర్పంచ్ దాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు ప్రారంభం



ఆర్వోప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ధాత్రీరెడ్డి, ప్రతాప్ శివకిశోర్

చింతపల్లిరూరల్: స్థానిక గిరిజన సంక్షేమ బాలురు, బాలికల ఆశ్రమోన్నత పాఠశా లల్లో విశాఖ రోటరీ క్లబ్ ప్రతినిధులు రూ.8 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన రెండు ఆర్వోప్లాంట్లను పాడేరు సబ్ కలె క్టర్ ధాత్రీరెడ్డి,చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివకిశోర్ మంగళవారం ప్రారంభించా రు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లా డుతూ గిరిజన ప్రాంతాల్లో విశాఖ రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమ న్నారు. గిరిజన గ్రామాల్లో మరిన్ని సేవలు చేయాలని కోరారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటూ సహకారం అందిస్తుం దన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, ఏటీడబ్ల్యూవో జయనాగ లక్ష్మి,హెచ్ఎంలు కొండలరావు,రామరా జుపడాల్,రోటరీ క్లబ్ సభ్యులు సురేష్‌కు మార్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం - ముగ్గురి అరెస్టు



నిందితులతో పోలీసులు

అనంతగిరి: స్కూటీపై మైదాన ప్రాంతా నికి తరలిస్తున్న రెండు కిలోల గం జాయిని స్వాధీనం చేసుకుని, ముగ్గురిని అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ కరక రాము తెలి పారు. మండలంలోని డముకు వ్యూపా యింట్ వద్ద సోమవారం సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీచేసినట్టు చెప్పారు. అరకువైపు నుంచి వచ్చిన స్కూటీని ఆపి తనిఖీచేయగా రెండు కిలోల గంజాయి బయటపడిందని, గం జాయితో పాటు స్కూటీని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గంజాయి తరలిస్తున్న విశాఖపట్నం ప్రాంతానికి చెందిన చింతపల్లి అప్పలరాజు, గుంట భరత్, డుంబ్రిగుడ మండలం గసభ పంచాయతీ అడ్రగుడ గ్రామానికి చెం దిన కిల్లో రాజు అనే ముగ్గురిని అరెస్టు చేసి, రిమాండ్ తరలించినట్టు ఎస్‌ఐ తెలిపారు.

అదుపు తప్పిన ట్రాలర్



సాకేతపురం జంక్షన్ వద్ద అదుపుతప్పిన ట్రాలర్

గోపాలపట్నం(విశాఖ): మర్రిపాలెం యార్డ్ నుంచి షీలానగర్ వైపు వెళ్తున్న భారీ ట్రాలర్ సాకేతపురం జంక్షన్ వద్ద అదుపుతప్పి.. పక్కనే ఉన్న విద్యుత్ స్తం భాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎటు వంటి ప్రాణనష్టం జరగలేదు. ఎయి ర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలివీ.. మర్రిపాలెం యార్డ్ నుంచి ట్రాలర్ ఐరన్ లోడుతో మంగళవారం ఉదయం 6.30 గంటల సమయంలో షీలానగర్ వైపు బయలుదేరింది. జాతీయ రహదారిపై సాకేతపురం జంక్షన్ వద్ద ముందు వెళ్తున్న వాహనాన్ని డ్రైవర్ తప్పించబోగా.. అదుపుతప్పింది. ఫ్రీలె ఫ్ట్‌లో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి.. ట్రాలర్ దిగువకు జారి నిలిచిపోయింది. అప్పటికి ఐదు నిమిషాల ముందు పారి శుధ్య కార్మికులు అక్కడే ఉన్నారు. మస్టర్ వేసుకుని, టీ తాగి పనులకు వెళ్లారు. వారు అక్కడే ఉండి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. ఉదయం సమయం కావడం తో ట్రాఫిక్ రద్దీ కూడా లేదు. ట్రాలర్ కిందకు జారి ఉంటే.. కిందన ఉన్న హోటల్‌లోకి చొచ్చుకుపోయేది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ట్రాఫిక్, ఎయిర్‌పోర్టు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తులో ఉంది.

జైల్‌లో మానసిక వైద్యులు అవసరం



జైల్ సూపరింటెండెంట్ కిశోర్‌కు మానసిక వైద్య పుస్తకాన్ని అందిస్తున్న రామారావు

ఆరిలోవ(విశాఖ): కారాగారంలో ఖైదీల కోసం మానసని వైద్యులు అవసరమని జిల్లా మానసిక సమీక్ష బోర్డు చైర్‌పర్సన్ విశ్రాంతి న్యాయమూర్తి బి.రామారావు తెలిపారు. విశాఖ కేంద్ర కారాగారాన్ని మంగళవారం జిల్లా మానసిక సమీక్ష బోర్డు సభ్యులు సందర్శించారు. బ్యారక్‌ల్లో ఖైదీలతో మాట్లాడారు. వారి మానసిక పరిస్థితి పరిశీలించారు. అనంతరం జైల్ సూపరింటెండెంట్ ఎస్.కిశోర్‌కుమార్ ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు. జైల్‌లో ఖైదీలకు మానసిక పరిస్థితిపై అవగాహన కల్పించడం తదితర వాటి గురించి చర్చించారు. ఈ సందర్భంగా బోర్డు చైర్‌పర్సన్, విశ్రాంతి న్యాయమూర్తి బి.రామారావు మాట్లాడుతూ ఖైదీలకు నిరంతరం మానసిక వైద్యం అందించాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం మానసిక వైద్య నిపుణులు జైల్‌లో అందుబాటులో ఉండాలన్నారు. సమావేశంలో బోర్డు సభ్యులు ఎ.సుచిత్ర, డాక్టర్ కె.వి రామిరెడ్డి, జైల్ అడిషనల్ సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ రామచంద్రరావు పాల్గొన్నారు.

జల్సాల కోసం బైక్ దొంగతనాలు

- నలుగురి అరెస్ట్, ఆరు బైక్‌ల స్వాధీనం
- అంతా 20 ఏళ్ల వయసులోపు వారే..



వివరాలు వెల్లడిస్తున్న క్రైం డీసీపీ వెంకటరత్నం

అక్కిరెడ్డిపాలెం(విశాఖ): చెడు వ్యసనాలు, జల్సా లకు అలవాటు పడి.. సులభంగా డబ్బులు సం పాదించాలనే అత్యాశతో దొంగతనాలకు పాల్ప డిన నలుగురు కటకటాలపాలయ్యారు. పలు చోట్ల బైక్‌లు, సెల్‌ఫోన్లను దొంగలించిన వీరిని క్రైం పోలీసులు పట్టుకున్నారు. గాజువాక పోలీస్ స్టేషన్‌లో క్రైం డీసీపీ ఎం.వెంకటరత్నం మంగళ వారం ఈ వివరాలు వెల్లడించారు. ఈ నెల 20న తన బైక్ చోరీకి గురైందని గాజువాకకు చెందిన బాధితుడు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇంటి ఆవరణలో బైక్ నిలిపి, ప్రహరీకి తాళం వేశానని, తర్వాత రోజు ఉదయం చూస్తే ప్రహరీ తాళం విరగ్గొట్టి ఉందని, బైక్ చోరీకి గురైందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇటువంటి నేరాలే గాజువాక, ద్వారకానగర్, న్యూ పోర్టు, ఆనందపురం, ఎయిర్‌పోర్టు, 2 టౌన్, 3 టౌన్ పరిధిలో కేసులు నమోదైనట్లు డీసీపీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తుకు జోన్-2 క్రైం ఏసీపీ సీహెచ్ శ్యామలరావు, సౌత్ సబ్ డివిజన్ క్రైం సీఐ కె.శ్రీని వాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ ఫుటేజీల్లో బైక్ దొంగత నానికి పాల్పడుతున్నట్లు గుర్తించి.. సోమవారం షీలానగర్ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి మరింత సమాచారం సేకరించి.. మరో ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. వీరిలో మాధవధార పెన్ స్కూల్ వెనుక నివాసం ఉం టున్న 20 ఏళ్ల సుంకర జగదీష్, కంచరపాలెం బాపూజీ నగర్‌కు చెందిన 19 ఏళ్ల చిక్కాల భరత్ ఉన్నారు. వీరి నుంచి సేకరించిన సమాచారంతో ఆరు బైక్‌లు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకు న్నట్లు డీసీపీ తెలిపారు.

తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకే..

నిందితులంతా మధ్య తరగతి కుటుంబానికి చెం దిన వారేనని డీసీపీ తెలిపారు. పైగా వీరంతా 20 ఏళ్ల వయసులోపే ఉన్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారు? కళాశాలలకు వెళ్తు న్నారా? వారిలో నిత్యం వచ్చే మార్పులేమిటి? తదితర అంశాలను గమనించాలని సూచిం చారు. పిల్లలపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల చెడు వ్యసనాలను గురవుతున్నారని ఆం దోళన వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన నలుగురు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బాని సలయ్యారని డీసీపీ వివరించారు. రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన బైక్‌ల సంరక్షణకు సరైన జాగ్రత్తలు పాటించాలని నగర ప్రజలకు ఆమె సూచించారు. వీల్ లాకర్‌ను తప్పనిసరిగా వినియోగించాలన్నారు. వాహన కంపెనీలు బైక్ లకు జీపీఎస్ ట్రాకర్ అమర్చిన తర్వాతే విక్ర యించాలన్నారు. ఈ కేసు ఛేదనలో ప్రతిభ కనబ రిచిన సిబ్బందిని ఆమె అభినందించారు. జోన్-2 క్రైం ఏసీపీ సీహెచ్ శ్యామలరావు, సౌత్ సబ్ డివిజన్ క్రైం సీఐ కె.శ్రీనివాసరావు తదిత రులు పాల్గొన్నారు.